సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 15, ఆగస్టు 2024 పేజీలు - 8

# యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా

★ ఉదయం నుండి సాయంకాలం వరకు ఇసుక రవాణా

★ చెక్ డ్యాం సమీపంలో ఇసుక తవ్వకం

★ రెవెన్యూ, పోలీస్ అధికారుల వ్యవహారం పట్ల రైతుల అసహనం



రాజాపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పోలీసులు, రెవిన్యూ అధికారుల వ్యవహారంతో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్నట్టుగా కొనసాగుతుంది. వివరాలలోకి పోతే మండల పరిదిలోని కుర్రారం గ్రా వాగు నుండి ఒక ట్రాక్టర్‌కు రెవిన్యూ అధికారుల నుండి అనుమతులు తీసుకుని నాలుగు ట్రిప్పుల ఇసుకన దోచుకుంటున్నారు. మూడు ట్రాక్టర్లు, ఒక డోజర్, 20 మంది కూలీలతో ఉదయం నుండి సాయం కాలం ఇసుకను దోచుకుంటు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు ఇసుకాసురులు. రైతుల కోసం ప్రభుత్వాలు చెక్క్ డ్యాంలు నిర్మించి,నీటి నిల్వను చేస్తుంటే, నేడు కొంత మంది రాజకీయ పలుకుబడితో చెక్ డ్యాం సమీపంనే లోతైన గుంతలు ఇసుకను తీయడంతో చెక్ డ్యాం కూలిపోవడం,డ్యామేజ్ జరుగుతుందని రైతులు మొత్తుకున్న విడంలేదు అని రైతులు అంటున్నారు. చెక్ డ్యాంతో చుట్టు పక్కల రైతులకు నీటి వసతి ఉంటుందని,ఇసుకను తీసివేయడంతో రాబోయో రోజులలో రైతులకు కష్టాలు ఏర్పాడుతాయని అన్నారు. రెవిన్యూ అధికారులు పర్మిషన్ ఇస్తే,రెవిన్యూ సిబ్బంది అక్కడే ఉండి పర్మిషన్ ఇచ్చిన ట్రాక్టర్ల వరకే తీసుకుపోయే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలి గాని,అక్కడ రెవిన్యూ సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఇష్టం వచ్చిన అన్ని ట్రాక్టర్ల ఇసుకను తీసుకపోవడం జరిగినదని తెల్పారు. జర్నలిస్టులు పోలీసులకు, రెవిన్యూ అధికారులకు ఫోటోలు పంపిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అక్రమ ఇసుక పై కుర్రారం గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్త పరిచినారు. జర్నలిస్టులు పంపిన ఫోటోలతో ఇసుక అక్రమార్కులపై వాల్టా చట్టం కింద తగిన చర్యలు తీసుకోవాలని లేనిచో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్టు రైతులు తెల్పారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - కలెక్టర్ హనుమంత్ కే.జండగే

వివరాలు 8లో

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

## అధనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ నెల 17 నుండి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. బుధవారం ఎల్ ఆర్‌ఎస్ పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్‌ఆర్‌ఎస్ పై ప్రతి గ్రామపంచాయతీకి ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరి గిందని, ఈ బృందంలో నీటిపారుదల శాఖ ఏఈ, పంచా యతీ కార్యదర్శి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఉంటారని తెలిపారు. బుధవారం జిల్లాలోని 15 మండలాల టీములకు శిక్షణ ఇవ్వగా, ఈ నెల 16న 16 మండలాల బృందాలకు ఎల్‌ఆర్ ఎస్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ తీసుకున్న బృందాలు 17వ తేదీన పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఈడిఎం దుర్గరావ్, డిటిసిపి లక్ష్మి నారాయణ, ఆర్డీవోలు, డిఎల్‌పిఓలు, తహసి ల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీ ర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఎంపీఓలు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సంవత్సరం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని, ఇందుకుగాను స్టేజి, అలంకరణ, వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు, ప్రజలు, మీడియా తదితరులందరికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీట్లు ఏర్పాటుతో పాటు,టెంట్లు, తాగునీరు ,ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. వర్షం వచ్చినా ఇబ్బంది కలగకుండా ఉండేలా రైన్ ప్రూఫ్ టెంట్లు వేయాలని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమాలను ఆయన వివరిస్తూ ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ చేస్తారని, పోలీసు గౌరవ వందనం స్వీకరణ, జిల్లా ప్రజలను ఉద్దేశించి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సాధించిన ప్రగతిపై ముఖ్య అతిథి ప్రసంగం, శకటాల ప్రదర్శన, పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకుగంటలకుసా పత్రాల పంపిణీ,

మిగతా 2లో

# సీజనల్ వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతకుమారి






**2ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సీజనల్ వ్యాధుల కారణంగా వచ్చే జ్వరం, డెంగ్యూ తదితర వ్యాధుల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెలుతున్నామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతకుమారి బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం-పచ్ఛధనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమీక్ష సందర్భంగా జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ సిఎస్‌కు తెలియజేస్తూ జిల్లాలో గత నెల ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగిందని, తిరిగి ఈనెల 16 నుండి మరోసారి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నల్గొండతో పాటు, దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి జ్వరం కేసులు వస్తున్నాయని, జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి శాంపుల్స్ కలెక్షన్‌తో పాటు, టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 214 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, బుధవారం తాను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిని సందర్శించడం జరిగిందని, బుధవారం ఆసుపత్రిలో మొత్తం 604 ఓపి కేసులకు గాను, 90 ఫీవర్ కేసులు వచ్చినట్లు గుర్తించడం జరిగిందని వెల్లడించారు. నల్గొండ మున్సిపాలిటీతో పాటు, తిప్పర్తి, కనగల్ దామరచర్ల నుండి కేసులు వస్తున్నాయని, ముఖ్యంగా దామరచర్ల ప్రాంతంలో జ్వర కేసుల నియంత్రణకు గతంలో ఒకసారి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ఇప్పుడు సైతం మరోసారి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని శాఖలను కలుపుకొని జ్వర నియంత్రణకు కృషి చేస్తామని ఆయన వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో ఈ వ్యాధులపై అవగాహన తీసుకురావాలని, వ్యాధులకు గురైన వారికి తక్షణ చికిత్స అందించాలని, దోమల నివారణ చర్యలను చేపట్టాలని, ముఖ్యంగా వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే అంశంపై ఎక్కువ దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా సీనియర్ అధికారులు సందర్శించాలని, జ్వరాలపై విద్యార్థులను, యాజమాన్యాలను అప్రమత్తం చేయాలని, ఎక్కడైనా అనుమానిత కేసులు ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని ఆదేశించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరు దోమతెరలు,

మిగతా 2లో

# గడ్డమీది ముత్యాలమ్మకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గడ్డమీది ముత్యాలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు అంతిమ యాత్రలో పాల్గొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు యాదగిరిగుట్ట మండల కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియలకు 5000వేల రూ.లు అందించిన కౌన్సిలర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కొత్త గుండ్లపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతీ ఇంట్లో తను ఒక కుటుంబ సభ్యురాలిగా చేరి వారి ఆరోగ్యం కుదుటపడే వరకు హాస్పత్రిలో ఉండి సేవలు చేసిన గుండ్లపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ గడ్డమీది ముత్యాలమ్మ 13వ తేదీ రోజున గుండెపోటు వచ్చి చనిపోవడం జరిగింది. వారి అంత్యక్రియల కోసం స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ 5000వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.

# ముదిరాజ్ జేఏసీ అధ్యక్షులుగా రమణ ముదిరాజ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముదిరాజ్ జెఏసి అధ్యక్షులు పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్ జేఏసీ తరపున పలు నియామకాలు చేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జేఏసీ మత్స్యకారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా లోకనబోయిన రమణ ముదిరాజ్, జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షునిగా బండి గోపాలకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చింతల దశరథ ముదిరాజ్, జింకల కృష్ణ ముదిరాజ్‌లను నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పుష్పలత ముదిరాజ్, జేఏసీ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ ముదిరాజ్, జేఏసీ సభ్యులు బోయిని నరేష్ ముదిరాజ్, రెడ్ల గణేష్ ముదిరాజ్, పిట్ల ఉదయ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, ఇప్ప కనకయ్య ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సమాజ్ అధ్యక్షులు దారం యువరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.



# దేశ విభజన గాయల స్మారక దినం

**నాగం వర్షిత్ రెడ్డి**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ మట్లాడుతు ఆగస్ట్ 14 అర్ధరాత్రి 12 గంటలకు దేశానికి స్వాతంత్ర్యం లభంచంది. వందల ఏళ్ల బానిసతా సంకెళ్లను తంపుకున్న ఆ క్షణాన్ యావత్ భార్తావనిలో ఆన్ందోత్షాహాలు వెల్లలవిరిస్వయి.. త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి... చన్నన పెదద అన్న తేడా లేకుండా ప్రజలంతా ఉదయిస్తున్న దేశ స్వాతంత్ర్యానికి స్వాగతం పల్లకారు. తొల్లస్వరి స్వాచ్ఛావాయువులు పీల్లిన్ ప్రజలు పులకించపోయారు. అయితే ఇది న్నణేనికి ఒకవైపు మాత్రమ్మే, దేశంలో దాదాపు మూడోవంతు భాగంలో స్వాతంత్ర్యం సంబరాలు కాదు, విషాదానిన మిగిల్లింది. దేశ విభజన్ కందరికి పీడకలలు మిగిల్లింది. వందల ఏళ్లలగా ఉన్న చోటే వారు పరాయి వారాయరు.

# కతాల్‌గూడ పాఠశాలలో బూట్లు పంపిణీ

**దండెంపల్లి సత్తయ్య**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కతాల్‌గూడ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వార్డు నివాసి కంచరకుంట్ల వెంకటరెడ్డి బూట్లు పంపిణీ చేయడం అభినందనీయం అని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. బుధవారం కతాల్ గూడ ప్రాథమిక పాఠశాలలో బూట్ల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాలల కు దీటుగా విద్యాబోధన తో పాటు యూనిఫామ్ దాతల సహకారంతో బెల్టు, టై ,బూట్లు ఇప్పించి పాఠశాలను ఆదర్శంగా నిలపడం అభినందనీయమని అన్నారు. వార్డు పరిధిలోని పెద్దలు తమ వంతు సహకారంగా పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు బూట్లు పంపిణీ దాత కంచరకుంట్ల వెంకటరెడ్డి రాణి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,వార్డు పెద్దలు మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్ రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, కంచర కుంట్ల వెంకట్ రెడ్డి, పజ్జురి పరమేష్, పజ్జురి సైదులు, దండెంపల్లి పరుశరామ్ బొడిగ జానయ్య, దాసరి ప్రశాంత్, దాసరి విజయ్, ఉపాధ్యాయులు చాంద్ బీ, ఆరోగ్యమ్మ, రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు

(మొదటిపేజీ తరువాయి)

దోమల నివారణ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశంపై జిల్లా కలెక్టర్లు కూలంకషంగా సమీక్షించాలని, అదేవిధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్లలోని విద్యార్థులకు ఇచ్చే భోజనం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, జ్వర కేసులకు సంబంధించి ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులపై తో సమీక్షలు నిర్వహించాలని ,ప్రజలకు మెరుగైన సేవలందించే విషయంపై దృష్టి సారించాల్సిందిగా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, ప్రైవేటు ఆసుపత్రులను కోరాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ జ్వర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఎవరు దోమల బారిన పడకుండా అవగాహన కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, డిఎఫ్ఓ రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫోట్ల శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిపిఓ మురళి, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయా పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ, స్టాల్స్ సందర్శన ఉంటా యని, ఈ కార్యక్రమాలన్నీ నిర్దేశించిన సమయం ప్రకారం పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే విద్యార్థులకు గ్రౌండ్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, స్టేజిని పూలతో అలంకరించాలని అన్నారు. వేడుకలకు హాజరయ్యే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూడాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. గ్రౌండ్లో తాగునీటితోపాటు, పరిశుభ్రత చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని, కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, ఆర్‌డిఓ రవి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిప్రతినిధులకు సయ్యద్ ముసాబ్ అహ్మద్, డిఎస్పి శివశంకర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలు పై మద్యపాన నిషేధ శాఖ అవగాహనా ర్యాలీ

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన ర్యాలీ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా నల్గొండ ఎక్సైజ్ శాఖ తరపున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ ప్రొహి బిషన్, ఎక్సైజ్ అధికారి సంతోష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తరపున చేపట్టిన మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ, మానవహారం కార్యక్రమం నిర్వహిం చమన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ర్యాలీ ప్రారంభించి క్లాక్ టవవర్ వరకు కొనసాగించమన్నారు. మానవ హారం అనంతరం విద్యార్థి, విద్యార్థి నిలచే ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ దుష్పరినామాలను తెలిపి మాదక ద్రవ్య రహిత నవ సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గురించి తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమం మిర్యాలగూడ, హాలియా, దేవరకొండ, నాంపల్లి, చండూరు, నకిరేకల్ ప్రధాన కేంద్రాలలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. నల్గొండ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి.చాణక్య, ఎ.కిషన్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్స్ రాకేష్, బి.ప్రసాద్ ఇన్స్పెక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలూరులోని పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి, పురపాలక కేంద్రంలోని ఏడవ వార్డులో ఏర్పాటుచేసిన అమృత్ 2. 0,నిధులు రూ. 17 .5 లక్షల తో చేపట్టిన రిజర్వ్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 27 కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు తోపాటు 84 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం రైతులకు రుణమాఫీరుణమాఫీని విడుదల చేస్తున్నాడని ఆయన తెలిపారు. అన్నమాట ప్రకారం నడుచుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని వారు అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షల రూపాయలు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ పూర్తిస్థాయి మార్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలు మూసి కాలుష్యంతో రక్షిత మంచినీటి కూడా ఒక పెద్ద సమస్యని, ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ పేరిట త్రాగునీరుని అందిస్తామని నేడు ఇంతవరకు ఏ గ్రామానికి పూర్తిస్థాయిలో అందించలేదని అన్నారు. గ్రామాలలో కృష్ణ నీటిలో ఫ్లోరైడ్ వాటర్ కలపడం ద్వారా ప్రజలు ఆ నీటిని తాగలేక వాడుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కార దిశగా మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ రిజర్వాయర్ వరకు 210 కోట్ల నిధులతో వాటర్ పైప్ లైన్ ద్వారా భువనగిరి ప్రాంతానికి పూర్తిస్థాయి మంజీరా వాటర్ ని అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 64 వాటర్ ఫిల్టర్ సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు .పోచంపల్లి మండలానికి 23 వాటర్ ప్లాంట్లు ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలపై వారికి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఎస్సీ వెంకటేశ్వరరావు, డి. మనోహర , తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్,ఏ ఈ కొండలరావు,కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ సామా మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, గుండు మధు, భోగభానుమతి విష్ణు, మోట రజిత రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ,భారత లవ కుమార్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,మండల ,పట్టణ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ , బోదాస్ చిన్న ఈ దయ్య, బండారు ప్రకాష్ రెడ్డి,నాయకులు గునిగంటి రమేష్ గౌడ్,గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మలిపెద్ది అంబరీష్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, పకీరు మల్లారెడ్డి,కాసుల అంజయ్య, యువజన నాయకులు తడక గౌరీ శంకర్, మోటే బాలు, జక్కిలి శంకర్, గునిగంటి వెంకటేష్, కీర్తి సంజీవ, రావుల అనిల్ ,జై సూర్య, సందీప్ ,తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా

# కొవ్వొత్తులతో ర్యాలీ




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బోధిధర్మ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హిందువులపై అహింసకాండనకు నిరసనగా బుధవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని స్థానిక నేతాజీ విగ్రహం వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్ ఆధ్వర్యంలో కొవ్వత్తి ర్యాలీని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రమేష్ గౌడ్, డబ్బికారు సాహెష్, బొడిగలింగం, కుడికాల బాల నరసింహ, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, కోశాధికారి కొండమడుగు మల్లేష్, కార్యనిర్వక కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, సభ్యులు రాజశేఖర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అమ్మితే కఠిన చర్యలు

## అశోక్ లేలాండ్ బండిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ బి.యాదయ్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్‌లో అక్రమంగా 30 కింటాల పిడిఎస్ రైస్‌ను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన జెనిగల మహేష్ తండ్రి పర్వతాలు ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# చికిత్స పొందుతూ గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

## సంతాపం తెలిపి ఆర్థిక సహాయం చేసిన ఎంపీడీవో

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో క్రిమిసహారిక మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న గ్రామపంచాయతీ వర్కర్ నెమ్మది వెంకన్న అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు బుధవారం ఎంపీడీవో వెంకటేశ్వరరావు నగదు 20వేల రూపాయలు అందజేశారు. మృతదేహంపై పుష్ప గుచ్చాలు ఉంచి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. వెంకన్న కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మృతునికి సంతాపం తెలిపిన వారిలో ఎంపీఓ సంజీవ, పంచాయతీ కార్యదర్శి షేక్ మునీర్, గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నెమ్మది లక్ష్మమ్మ, జిపి వర్కర్లు విజయ్ లక్ష్మయ్య గురువయ్య గోపాల్‌లు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసినారు. స్టోర్‌లో ఉన్న మెడికల్ రిజిస్టర్లను పరిశీలించినారు. రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లు ఇబ్బంది పడకుండా చూడాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో ఐమాక్స్ లైట్లు ప్రారంభం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులతో మంజూరు అయిన ఐమాక్స్ లైట్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల బీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కూడలిలో ఐమాక్స్ లైట్లను కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళినామన్నారు. వెంటనే స్పందించి నిధులను మంజూరు చేయించిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, అద్దంకి యాదగిరి, అద్దంకి రామలింగం, ఆరకంటి పాపయ్య, మునుగోటి దయాకర్ సిపిఐ నాయకులు స్వామి, రమణారెడ్డి, రమేష్, రామారావు సుమన్, సైదులు, పాండు, యాదయ్యా, అంజయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

# కిష్టాపురంలో వీధిలైట్లు ప్రారంభం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన విధి లైట్లను బుదవారం మునుగోడు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే గ్రామానికి 6 ఎల్ఈడి బల్బులను మంజూరు చేయించినందుకు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రమేష్, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, బోయ సురేష్, మునుకుంట రాములు, మునుకుంట్ల అంజయ్య పాల్గొన్నారు.



# కోదాడలో 200 అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ

## ర్యాలీ ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల




కోదాడ, మేజర్‌న్యూస్ : ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం కోదాడలో 200 అడుగుల జాతీయ పతాకం తో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీగా విద్యార్థులు, దేశభక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్న ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల ప్రారంభించారు. బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి తిరిగి మళ్లీ బస్టాండ్ మీదుగా రామ్ రెడ్డి పాలెం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 100 అడుగుల జాతీయ జెండా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని, నేడు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి అన్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఇండియన్ వెటరన్స్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రవీందర్ రావు, రాష్ట్ర కోఆర్డినేటర్, సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ రావు, ప్యాట్రన్ గుండాపూనేని నాగేశ్వరరావు, జగనిప్రసాద్, సూర్యపేట జిల్లా కోఆర్డినేటర్ గోవింద నవీన్, పైడిమర్రి వెంకటనారాయణ, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బంగ్లాలో ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రజాసంఘాల నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వరాజ్యంలో 80 కోట్ల మంది ప్రజలు పేదరికపు ఆగాధంలో కొట్టుమిట్టాడుతున్నారని, మరోవైపు పిడికెడు మందిగా ఉన్న అంబానీ ఆదాయం మన జాతీయ ఉత్పత్తిలో 10%గా ఉంది అని, మిగతా మొత్తం ఆదాని, బిర్లా, టాటా తదితరుల ఆదాయం కలిపితే 50 శాతానికి ఉంటుంది. నేడు మన దేశం అప్పు 181లక్షల68, వేల456 కోట్ల రూపాయలు దీన్ని మన దేశ జనాభాకు పంచితే ఒక మనిషికి 1,లక్ష18 వేల రూపాయలు పడుతుందని, ఈ అప్పులపై ప్రతి సంవత్సరం వడ్డీ 11లక్షల62, వేల940 కోట్ల రూపాయలు చెల్లించవలసి వస్తుంది, మన దేశ బడ్జెట్ 48 లక్షల20 వేల 512 కోట్ల రూపాయలు, దేశ బడ్జెట్ కంటే అప్పు 62% పైగా ఉన్నదంటే మన ఆర్థిక విధానానికి మరణశాసనం రాసినట్లే అని అన్నారు. రాబడి లేక ప్రతి 30 సెకండ్లకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇప్పటికీ సమాన పనికి అసమాన వేతనమే అందుతుందన్నారు. నేటి పాలకులు అన్ని వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకోవడంతో సుప్రీంకోర్టు సైతం నోరు మూసుకుంటుందని, మీడియా మొత్తం మోడీ మయంగా తయారయింది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డేవిడ్ కుమార్, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామల్ల నవీన్, గంటా నాగయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పివైఎల్ రాష్ట్ర నాయకులు కొనుకుంట్ల సైదులు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు పి.కిరణ్, అలుగువెల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల



కోదాడ, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న స్వయం సహాయక సంఘాలలోని మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిర మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక విభాగం మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి అవగాహన సదస్సులో డ్వాక్రా సంఘాల మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలలో పనిచేసే మహిళలు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్తగా ఉంటారని, వారు ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా రుణాలు పొంది సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి, పివో మెప్మా రేణుక, సిఓ వెంకన్న, శ్రీనిధి మేనేజర్ రామారావు, సీఆర్పీలు విజయరాణి, రాణి, అర్చన చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువుల పై దాడులకు నిరసనగా ర్యాలీ




కోదాడ, మేజర్‌న్యూస్ : గత కొద్ది రోజులుగా బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల పేరుతో హిందువుల పైన, హిందూ దేవాలయపైన జరుగుతున్న దాడులు, ధమనకాండకు నిరసనగా కోదాడలో బుధవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందూ దేవాలయాలకి, హిందువులకు మద్దతుగా భారత ప్రభుత్వం వారిని రక్షించేందుకు ఆ దేశంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సేవ్ హిందువులు అనే నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్, విశ్వ హిందూ పరిషత్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బొల్లం జన్మదిన వేడుకలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులు బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం రాజీవ్ చౌరస్తా వద్ద బారాస శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కవితా రెడ్డి కేక్ కట్ చేశారు. పలువురు బారాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాత నేరస్తులంత సత్ప్రవర్తనతో మెలగాలి

## కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ పాత నేరస్తులంతా సత్ప్రవర్తనతో ఉండాలని కోదాడ గ్రామీణ సిఐ రజిత రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని అమీనాబాద్ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వచ్చే నెలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించే లక్ష్యంతో, ప్రజా శాంతికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. రౌడీషీటర్స్, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు ప్రవర్తిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రవర్తన మార్చుకోకుండా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడీయాక్టులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలి

## – పట్నం కపిల్



భువనగిరి మేజర్‌న్యూస్ః స్వతంత్ర ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గోన్ని దేశభక్తిని చాటుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ అన్నారు. ఈ సందర్భంగా జనతా యువ మోర్చా ఆద్వర్యంలో స్దానిక బిజెపి కార్యయలం నుండి తిరంగా బైక్ ర్యాలీని భువనగిరి మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మరియు హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కో-కన్వీనర్ పాదరాజు ఉమా శంకర్ రావు చేతుల మీదగా ప్రారంబించారు. ఈ బైక్ ర్యాలీ బిజెపి కార్యలయం నుండి ప్రారంబం అయి నల్లగొండ చౌరస్తా,వినాయక చౌరస్తా,పాత బస్టాండ్,తిరిగి రైతు బజార్ మీదగా శివాజీ చౌరస్తా వరకు కొనసాగినది. ఈ సందర్బంగా పట్నం కపిల్ మాటలాడుతు భారతప్రదాని నేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగరవేసి తమ దేశ భక్తిని చాటుకోవాలని అన్నారు. ప్రతి యువకుడు జాతీయ భావాలను తెలుసుకుని దేశ సమగ్రత అబివృద్ధికి తోడ్పాడాలని అన్నారు. దేశ చరిత్రను ఇతరులకు వివరిస్తు మన దేశ భక్తిని చాటుకోవాలని అన్నారు. యువతి యువకులే దేశాన్నికి వెన్నముకలు అని అన్నారు. దేశభక్తులుగా మారి దేశాన్ని రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,జిల్లా ప్రదాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా,సదానందం, దిండు భాస్కర్,బట్టు క్రాంతి,నీలం రమేష్,వైజయంతి,సురేష్ రెడ్డి,దుర్గపతి లక్ష్మినారాయణ,జనగాం నరసింహ చారి,పోకల రవీందర్ పాల్గోన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వంశీ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని అన్నంపట్ల గ్రామానికి చెందిన ఊట్ల ధనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.బీజేవైఎం మండల అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్ బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మగ్రి మహేష్,రావుల సాయికిరణ్,చాట్ల వినోద్,అవినాష్,అజయ్,రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# బాలలింగయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



రాజాపేట మేజర్న్యూస్ఃమండల పరిదిలోని సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంపు బాలలింగయ్య బుదవారం అనారోగ్యంతో మరణించడంతో ,ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాలలింగయ్య మృతదేహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెల్పారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్,నాయకులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# గాంధీ, అంబెద్కర్ విగ్రహల శుద్దికరణ

## – చంద మహేదంర్ గుప్తా




భువనగిరి మేజర్న్యూస్ఃమండల పరిదిలోని తుక్కాపురం గ్రామములోని స్వతంత్ర సమరయోధులు గాంధీ మరియు అంబెద్కర్ విగ్రహలను "హర్ ఘర్ తిరంగా యాత్ర"లో భాగంగా శుద్దికరణ చేసారు.ఈ సందర్భంగా పుర వీధులలో తిరంగా ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి చందా మహ్దేర్ గుప్తా మాటలాడుతు మన దేశ ప్రదాని నరేంద్రమోడీ పిలుపు మేరకు దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారని, అందులో భాగంగా ఈ గ్రామములో తిరంగా ర్యాలీని నిర్వహించామని,ఈ గ్రామములో కూడ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి,తమ దేశభక్తిని చాటుకోవాలని అన్నారు.యువతలో దేశభక్తిని నింపాలని అన్నారు.ఈ కార్యక్రమము లో హర్ ఘర్ తిరంగా జిల్లా కో- కన్వీనర్ పాదరాజు ఉమా శంకర్ రావు,బిజెపి మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్‌రెడ్డి,మండల ప్రదాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్,సీనియర్ నాయకులు వడ్డెబోయిన వెంకటేశం,మండల ఉపాధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్,కంటం కిషోర్,తదితరులు పాల్గోన్నారు.

# ఏకదశ దిన కర్మలో పాల్గోన్న పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి మేజర్న్యూస్ఃభువనగిరి పట్టణం రాయగిరిలోని లింగ బస్వా గార్డెన్‌లో అర్బన్ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరవెల్లి సంతోషం చారి అత్త రుద్రోజ బుచ్చమ్మ ఏకదశ దిన కర్మంలో భాగంగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,అర్బన్ కాలనీ మాజీ మున్సిపాల్ కౌన్సిలర్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ పాల్గోని ఘనంగా నివాళ్ళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులు కుమారులు రుద్రోజు నర్సింహ చారి,రుద్రోజు ఆశోక్ చారిలను పరామార్శించారు.ఈ కార్యక్రమములో యూత్ కాంగ్రెస్ నాయకులు మంద ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

# గుర్రపు డెక్క ఆకులను తొలగించాలి

## – సిపిఎం



భువనగిరి మేజర్న్యూస్ఃమోదుగుంపల్లి దగ్గర ఉన్న చెక్ డ్యాంకు ఆక్రమముగా పెట్టిన గండిని పుడ్చాలని,కాలువలోని గుర్రపు డెక్కను తోలగించాలని ,రైతులకు సాగు నీరు అందించాలని సిపిఎం డిమాండ్ చేసినది.ఈ సందర్భంగా సిపిఎం నమాత్‌పల్లి,అనాజిపురం గ్రామ శాఖ ఆద్వర్యంలో నర్సింహ,మాటూరి బాలరాజు సందర్శించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మాటలాడుతు అనాడు కాలువను సాధించడానికి రైతులతో పాటు సిపిఎం పార్టీ నాయకత్వంలో సాధించుకోవడం జరిగినదని తెల్పారు.కాని కాలు మొత్తం గుర్రపు డెక్కతో నిండి పోయినదని,చెక్ డ్యాం వద్ద అక్రమముగా గండి పెట్టడం జరిగినదని,వెంటనే అక్రమ గండిని పూడ్చాలని,కాలువలో ఉన్న గుర్రపు డెక్కను తొలగించి రైతులకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇప్పటికైన స్తానిక ఎమ్మెల్యే,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో మండల కార్యదర్శి దయ్యాల నరసింహ,మండల కార్యదర్శి ఏదునూరి మల్లేశం పాల్గోన్నారు.

# ఇందిరా కాంగ్రేస్ భవనంలో జాతీయ పతాక ఆవిష్కరణ

## – ఎంఏ ఎజాస్



భువనగిరి(ఆలేరు) మేజర్న్యూస్ఃనేడు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆలేరు మున్సిపాల్ పరిదిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ఉదయం 7 గంటలకు అదేవిదంగా 8 గంటలకు ఇందిరా కాంగ్రేస్ భవనం నందు జాతీయ పతాక ఆవిష్కర కార్యక్రమము కలదని ఆలేరు కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ తెల్పారు.ఈ సందర్భంగా ఎజాస్ మాటలాడుతు ఈ కార్యక్రమమునకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గోంటున్నారని,ప్రజా ప్రతినిధులు,కౌన్సిలర్లు,పట్టణ,మండల నాయకు లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీసెల్,మహిళా విభాగం, కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

# భూ చట్టాలపై న్యాయ నిపుణులతో కమీటి ఏర్పాటు చేయాలి

## – జూకంటి



రాజాపేట మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో ధరణి సమస్యల పరిష్కారం కోసం భూ చట్టాల న్యాయ నిపుణులతో కమీటి ఏర్పాటు చేసి దేశంలోని 18 రాష్ట్రాలలో అమలౌతున్న ఆర్ ఓ ఆర్ చట్టాలనపు అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ ఓ ఆర్ 2024 ముసాయిదా చట్టం తీసుకు వచ్చి ఆగస్టు 2 నుండి 23వ తేది వరకు ప్రజాబిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పలు సూచనలు చేస్తూ బుదవారం సిసిఎల్ఏ కమీషనర్ కార్యలయంనకు మెయిల్ ద్వార లేఖ పంపడం జరిగింది.ఈ సందర్భంగా జూకంటి మాటలాడుతు తెలంగాణ ప్రాంతంలో జమాబంది నిర్వహణ లేకపోవడం మూలంగా భూ రిక్డాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు.జమాబంది నిర్వహణకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అదేవిదంగా ధరణికి ఎక్కనటువంటి భూములను నూతన ఆర్ఓఆర్ చట్టంలో చేర్చేల ముసాయిదా చట్టంపై జిల్లాల వారిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు.

# సిపిఎం సీనియర్ నాయకుడు మృతికి జోహార్‌లు



## జులకంటి రంగారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : సిపిఐఎం సీనియర్ నాయకులు, వట్టిమర్తి మాజీ సర్పంచ్ రాచమల్ల రామచంద్రం అనారోగ్యంతో హైదరాబాద్ లోని హాస్పిటల్లో మరణించారని సిపిఐఎం రాష్ట్ర నాయకులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహ రెడ్డి, సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, డి మల్లేశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, కందాల ప్రమీల, బండ శ్రీశైలం, సిహెచ్ లక్ష్మినారాయణ, కె నాగిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మృతికి సంతాపం, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వట్టిమర్తి గ్రామ సర్పంచ్‌గా సుమారు రెండు దశాబ్దాల పాటు పనిచేశారని, 1994 - 97 మధ్యకాలంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశారని గుర్తు చేశారు. వారు పార్టీలో వట్టిమర్తి గ్రామ పార్టీ సభ్యునిగా జీవితం ప్రారంభమై జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారు. నార్కెట్పల్లి మండల బాధ్యుడిగా, మండల కార్య దర్శిగా, నల్లగొండ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులుగా, చౌటుప్పల్‌లో జరిగిన జిల్లా మహాసభలు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైనారని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ డివిజన్ అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలం పని చేశారని పేర్కొన్నారు. నాటి నకిరేకల్ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి, నల్లగొండ శాసనసభ్యులు నంద్యాల నర్సింహ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే అనేక గ్రామాల్లో అసైన్ భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత కూడా వీరికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ కాలంలో కూడా జైలుకు వెళ్లారని చెప్పారు. ఆయన జీవితమంతా ప్రజల కోసమే, ఆయన తుదిశ్వాస శ్వాస విడిచే వరకు ఎర్రజెండా వెనకాలే ఉన్నారని అన్నారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన అంత్యక్రియలు వట్టిమర్తి గ్రామంలో ఆగస్టు 15 గురువారం జరుగుతాయని తెలిపారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## పడకంటి రాజు

### షూలు ఐడి కార్డులు, బెల్టు, టై, పంపిణీ

చింతపల్లి, మేజర్న్యూస్ : పోలేపల్లి రాంనగర్ చెందిన సీనియర్ నాయకులు పడకంటి రాజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెల్టు, షూ ఐడి కార్డులు, టై పంపిణీ చేశారు. హెడ్మాస్టర్ దేవేందర్ రెడ్డి, పాఠశాల అధ్యాపకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పడకంటి మల్లేశా, మోగతాల దుర్గయ్య, బోస్ ఆనంద్, పిట్టల రాములు, ఈద రాములు, దండగుల జంగయ్య, ఆలంపెల్లి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సూర్య

గురువారం
15 ఆగస్టు 2024

## ఘనంగా ముగిసిన అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కౌన్సిల్ సమావేశాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏ.ఐ.ఎస్.జి.ఈ.ఎఫ్.) జాతీయ కౌన్సిల్ సమావేశాలు నాంపల్లి గాంధీ భవన్ ప్రక్కనగల టి.ఎన్.జి.ఓస్. యూనియన్ కేంద్ర సంఘం కార్యాలయంలో రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఘనంగా ముగిశాయి. బుధవారం ముగింపు సమావేశం జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సుభాష్ లాంబ,జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకుమారన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జాతీయ కౌన్సిల్ సమావేశంలో 24 రాష్ట్రాల ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్),కార్యవర్గ సభ్యులుల ఆధ్వర్యంలో రెండు రోజుల సమావేశాలు ఘనంగా జరిగాయి. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కామ్రేడ్ సుభాష్ లాంబ,ఏ. శ్రీకుమార్,ఇతర కార్యవర్గ సభ్యులు, దేశంలోని ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక వర్గాలు ఏదుర్కొంటున్న ఉద్యోగుల సమస్యలను సుధీర్ఘంగా చర్చించి, భవిష్యత్ కార్యచరణకు తగిన మార్గాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా టి.ఎన్.జి.ఓస్.యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీలు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు ఏదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారితో చర్చించి,అన్ని సమస్యలు పరిష్కరించుకుంటామని వారు చెప్పారు. సి.పి.ఎస్.రద్దు,పెండింగ్‌లో ఉన్న డి.ఏ.లను విడుదల,నూతన వేతన సవరణ,నూతన క్యాడర్‌సెండ్,ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకంలాంటి అనేక సమస్యలు తెలంగాణ ఉద్యోగులు జే.ఏ.సి. ఆధ్వర్యంలో ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చేసుకుంటామన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న 122 మంది తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకుని రావడానికి విజ్ఞప్తి చేసిన వెంటనే తగిన ఆమోదం తెలిపి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమ్మతి లేఖను రాయడం జరిగిందన్నారు. ఇంతకుముందున్న కె.సి.ఆర్. సర్కార్ గత దశాబ్ది కాలంగా తెలంగాణ ఉద్యోగులను పట్టించుకోలేదని,సమస్యలను మానవతా ధృక్పథంతో సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి పరిష్కరించి, వారిని తెలంగాణకు తీసుకువస్తున్నందుకు టి.ఎన్.జి.ఓస్.యూనియన్ కేంద్ర సంఘం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. దేశ వ్యాప్తంగా వేతన జీవులు ఏదుర్కొంటున్న అనేక సమస్యలను వాస్తవ వివరాల ఆధారంగా ఆదాయం పన్ను పరిధిని పెంచడం, కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు,ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయడం,కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యూలరైజేషన్ చేయడంలాంటి అనేక సమస్యలను సాధించుకోవడంకోసం దశలవారిగా ప్రభుత్వాలపై ఉద్యోగుల కార్యచరణను ప్రకటిస్తామన్నారు. ఏ.ఐ.ఎస్.జి.ఈ.ఎఫ్. జాతీయ కార్యవర్గ సమావేశంలో టి.ఎన్.జి.ఓస్.యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్),అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకటేశ్వరుల, ముత్యాలు,సత్యనారాయణగౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు కె. లక్ష్మణ్,బుచ్చిరెడ్డి,హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీకాంత్,పి.హరి,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, కురాడి శ్రీను,శంకర్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశోక్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జావీద్ అలీ, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కిషన్,శేఖర్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేష్, లక్ష్మణ్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీహరి,రాంమోహన్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజీవ్‌రెడ్డి,చంద్ర నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్,టి.ఎన్.జి.ఓస్. కేంద్ర సంఘం నేతలు కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఉమాదేవిరెడ్డి, మాధవి, శైలజా,నరసింహారెడ్డి, అనురాధ, సంతోష్ తదితరులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రధానంగా పేర్కొన్న ఉద్యోగుల డిమాండ్లుః

సి.పి.ఎస్.ను రద్దుచేసి, ఓ.పి.ఎస్.ను కొనసాగించాలి....పెండింగ్‌లోనున్న డి.ఏ.లను వెంటనే విడుదల చేయాలి.... ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాలి.... ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి..... కాంట్రాక్టు-అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి- ఇప్పటివరకు పనిచేస్తున్న వారిని వెంటనే రెగ్యూలర్ చేయాలి..... ఇన్‌కంటాక్స్ పరిధిని రూ.10లక్షలకు పెంచాలి.... ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలి..... గ్రంథాలయం,మార్కెటింగ్ కమిటీ, ఏయిడెడ్ సంస్థల ఉద్యోగులకు 010-ద్వారా వేతనాలను చెల్లించాలి.... నూతన జిల్లాలకు అదనపు క్యాడర్ సంఖ్యను మంజూరు చేయాలి.

## అల్వాల్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 350 తిరంగా జెండాల పంపిణీ



అల్వాల్,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలువు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం క్రింద, మచ్చ బొల్లారం 133 డివిజన్ లోని సాయి కిడ్స్ పాఠశాలలో రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని, ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు 350 జా తీయ జెండాలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన తెలియజేశారు. సీనియర్ నాయకులు అసెంబ్లీ కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, దండుగుల వెంకటేష్ మల్లికార్జున యాదవ్, ఆనంద్, ప్రకాష్ చౌదరి , అరుణ్ రాజు, నవీన్, రమేష్ యశ్వంత్ యాదవ్ ,స్కూల్ ప్రిన్సిపల్ అనిత ఉపాధ్యాయురాలు పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఏజీఎం రవికుమార్, ఏటీఎం డి నాగేశ్వరరావు, అసోసియేటివ్ ఎగ్జిక్యూటివ్ డీన్ డి.శంకర్రావు, అసోసియేటివ్ డీన్ సుమన్, ప్రిన్సిపల్స్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొని అమూల్యమైన సలహాలు సూచనలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థినులు తమ ఆటపాటలతో హోరెత్తించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత : జి. శంకర్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; జి శంకర్ రాజు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ అద్వర్యంలో రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై బేగంపేటలోని వోడాఫోన్ ఐడియా ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేసినారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరం, ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5000 వరకు జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ప్రమాదం. వాహనాలకు భీమా తప్పనిసరిగా చేయించాలి. ఇట్టి కార్యక్రమములో జార్జ్ -సి.ఈ .ఓ, జయలక్ష్మి-నోడల్ ఆఫీసర్, ఫర్వీన్-అడ్మిన్ మరియు 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్ క్రాస్ ,హైదరాబాద్ జిల్లా చైర్మన్



జూబ్లీహిల్స్, మేజర్డి న్యూస్: రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ రాష్ట్ర ఎం.సీ సభ్యులు మరియు ట్రెజరర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, రాష్ట్ర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కమిటీ సభ్యులు డా. బి. విజయభాస్కర్ గౌడ్ గార్లు రాజ్ భవన్ లో మన రాష్ట్ర నూతన గవర్నర్గా నియమితులైన గౌరవనీయులు విష్ణుదేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ భవిష్యత్తులో నిర్వహించే అభివృఎద్ధి కార్యక్రమాలలో ముఖ్యమైన బ్లడ్ సెంటర్ నిర్మాణానికి చేయూతను అందించి నిధులను మంజూరు చేయాలని కోరారు.

## శ్రీకారం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ పలు అభివృద్ధి పనులకు గనుల శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, అధికారులు ఈ ఈ శ్రీనివాస్, జిహెచ్ఎంసి డిఎంసి కాదిర్ ,డి ఈ గీత, మురళి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న గురుకుల విద్యార్థులు

▶▶ విద్యార్థులు జీవించే హక్కును ప్రభుత్వం కాలరాస్తుంది

▶▶ కార్పోరేట్ విద్యా నియంత్రణ జెసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ నిలయాలు అయినటువంటి గురుకుల పాఠశాలలో నాసిరకం, నాణ్యత లేని ఆహారం, దుర్గంధపూరితమైన పరిసరాలతోవేలాది మంది విద్యార్దులు అస్వస్థతనకు గురువుతన్నారని చికిత్సఅందక పాటు, తేలు, దోమ కాటు విష జ్వరాలు, ఫుడ్ పాయిజనింగ్ లాంటి ఘటనలతో విద్యార్దులు ప్రాణాలు కోల్పోతుంటే రాషర్ట ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆరోపించారు. సైంటిఫిక్ అప్రోచ్ లేకుండా అనాలోచిత విధానాలతో కోట్లాది రూపాయలు బడ్జెట్ ఉన్న గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు, రెగ్యులర్ ఉపాధ్యాయులను, మెస్ ఛారీజలను పెంచకుండా అతి తక్కువ నిధులు కెటాయిస్తు శ్రమజీవుల బిడ్డల భవిష్యత్తులపై కక్ష సాధింపు చేస్తుందని ప్రభుత్వ నిర్లక్ష్యంతో గురుకుల పాఠశాలలో కల్లోల పరిస్థితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కారణమయ్యాడని విమర్శించారు. సత్వరమే గరుకుల పాఠశాలల్లో హెల్త్ ఎమర్జీన్సి విధించే ప్రక్షాళన చేసి పుష్టికరమైన ఆహారాన్ని అందించాలని చెన్నోజు డిమాండ్ చేశారు. గురుకులాల్లో అనేక మంది అస్వస్థతకు గురువుతున్నా, విద్యార్దులు ప్రాణాలు కోల్పోతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోపోవడం చూస్తుంటే బాలల హక్కుల ఉల్లంఘటనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందనే అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయన్నారు. సమాజంలో విద్యార్దుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, అన్ని రంగాల్లో అభివృద్ధికి రెండు లక్షల పైగా బడ్జెట్ ప్రవేశపెట్టినా విద్యా రంగానికి అతి తక్కువ నిదులు కెటాయించి తన చిత్తశుద్దిని చాటుకున్నారన్నారు. సత్వరమే గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్‌లను అరికట్టాలని విద్యార్దులకు పుష్టికరమైన ఆహారాన్ని అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.



క్యాంపు కార్యాలయం లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారుగా 30 మంది లబ్ధిదారులకు మొత్తం 10,19,500 /- రూపాయల చెక్కులను అందజేశారు.




హైదరాబాద్/ మేజర్ న్యూస్ : ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సుప్రీంకోర్టు ఇచ్చిన %బాజ% వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా మాల న్యాయవాదులు నిర్వహించిన నిరసన దీక్ష, మాలల మహాధర్నాకు మద్దతు తెలిపి, వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్ రావు, మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా న్యాయవాదుల సంఘీభావం

**పాల్గొన్న వి.హెచ్.పి అధికార ప్రతినిధి రావినూతుల శశిధర్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా బుధవారం రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి జాతీయ అధికార ప్రతినిధి డా. రావినూతుల శశిధర్ పాల్గొని బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ మతోన్మాద జీహాద్ కారణంగా జరుగతున్న హిందువుల హత్యలు, అత్యాచారాలను, దేవాలయాలు, హిందువుల ఆస్తుల ధ్వంసాన్ని యావత్ ప్రపంచం ముక్తకంఠంతో ఖండించాలని, ఈ సంక్షభ సమయంలో భారతీయ సమాజం బంగ్లాదేశ్ హిందవుల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం బంగ్లాదేశ్‌లోని హిందువులను కాపాడడానికి భారత ప్రభుత్వం అవసమైన కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతు రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ తీర్మానం చేసి భారత రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి పంపుతున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామారావు, శ్రీనాద్, ప్రదీప్, నరేష్, నగేష్, విజయ్‌రాథోడ్, విష్ణువర్దన్, అర్చన, శోభన, జ్యోత్స్న, వినోద్‌లతో పాటు ఎటిఎఫ్ కన్వీనర్ బ్రహ్మాచారి పాల్గొన్నారు.





స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, రవీందర్ రెడ్డి ఓల్డ్ బోయిన్పల్లి లోని 400 మీటర్లతో త్రివర్ణ పతాకాన్ని ఓల్డ్ బోయిన్పల్లి అస్మత్ పేట అంబేద్కర్ విగ్రహం నుండి బోయిన్పల్లి వార్డు ఆఫీసు వరకు స్థానిక ప్రజలతో మమేకమై జాతీయ జెండాను చేతపట్టుకుని స్కూల్ చిన్నారులు లతో ఊరేగిస్తూ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమం లో ఇర్ఫాన్, కర్రే జంగయ్య, ఇజాజ్, హరినాథ్, మక్కల నరసింగ్ రావు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే స్వచ్ఛ గాలి, స్వచ్ఛ నీరు

**పార్కులో మొక్కలు నాటి, స్వంత నిధులతో బెంచీల ఏర్పాటు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కె.డి నగర్ కాలనీలోని సురభి పార్క్‌లో మొక్కలు నాటిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పార్కులో విశ్రాంతిగా కూర్చునేందుకు తన సొంత నిధులతో సిట్టింగ్ బెంచీలను ఏర్పాటు చేశారు. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా సాగాలంటే కచ్చితంగా కావాల్సింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు అని, అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే మొక్కలు అనేవి అధికంగా నాటాలన్నారు. త్వరలోనే పార్క్ అభివృద్ధికి,కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్దన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రాఘరామ్‌నేత, కాలనీ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, అమరేందర్‌రెడ్డి, కృష్ణారావు, కాంతారావు, వెంకట్‌రమణ, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రావు, పవన్‌కుమార్, రామచంద్రమూర్తి, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

# ది టైమ్ లెస్ ఎడిట్, సృజనాత్మక సాంకేతికత ఆభరణాలని సమర్పిస్తున్న కీర్తిలాల్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ లగ్జరీ జ్యువెలరీ బ్రాండ్ అయిన కీర్తిలాల్స్, తన తాజా వజ్రాభరణాల సేకరణ అయిన ది టైమ్ లెస్ ఎడిట్, అత్యాదునిక సృజనాత్మక సాంకేతిక ఆభరణాలని తన సోమాజిగూడ సర్కిల్ షోరూంలో ప్రదర్శిస్తోంది. ఈ సందర్భంగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ డైరెక్టర్–బిజినెస్ స్ట్రాటజీ, అన్నారు. ఈ ది టైమ్ లెస్ ఎడిట్ సేకరణ, ఆధునిక శైలి ప్రామాణికమైన సాంప్రదాయిక శ్రేష్టతలని ఎంతో చక్కగా మేళవించి, ప్రత్యేకమైన రూపకల్పనలతో సంక్లిష్టమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ విశిష్టమైన సేకరణ, సాంప్రదాయిక శోభని, సమకాలీనతో కలిపి సౌందర్యాన్ని పునరావిష్కరిస్తోందన్నారు. కీర్తిలాల్స్ సృజనాత్మక సాంకేతిక ఆభరణాలు, లగ్జరీ నగల్ని అదునాతన సాంకేతికతలతో, ఇంటరాక్టివ్ అంశాలు, అనుగుణ్యంగా మార్చుకునే అంశాలతో విప్లవీకరిస్తున్నాయి. ఆధునిక ఆలోచనతో రూపొందించిన ఈ సేకరణ సాంప్రదాయిక నగల తయారీని పునర్ నిర్వచిస్తోందన్నారు. మా ప్రేరణలని హైదరాబాద్ లోని కీర్తిలాల్స్ షోరూంలో ఆగస్ట్ 22, 2024 వరకూ సందర్శించవచ్చునన్నారు. ఈ అసాధారణమైన ఆభరణాలని ప సాంప్రదాయి శోభని, సాంకేతిక సృజనాత్మకత, రూపకల్పనలతో మేళవించడంలో మా నిబద్ధతని ఇవి ప్రదర్శిస్తాయనీ, అసాధారణ హస్తకళా నైపుణ్యాన్ని, సృజనాత్మకతని స్వయంగా సందర్శించాల్సిందిగా అందరినీ ఆహ్వానిస్తున్నాం అన్నారు.



హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ లో జాతీయ జెండాలను న్యాయవాదులందరికీ పంపిణీ చేశారు.



కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన నాగరాజు తనయుడు రాజు కు ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 60 వేల చెక్కును బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లక్ష్మణ్ రామారావు, మగ్దూం, అరుణ్, అస్లాం , రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా మేజర్ న్యూస్, కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో అందిస్తున్న వైద్య సేవలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ ,మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులకు అందించే చికిత్స వివరాలను ఆమె ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్యాంసుందర్, కవితా, సుశీల, అనాజ్, ఆశా వర్కర్లు పద్మ, పార్వతి పాల్గొన్నారు.

# 320 వాట్స్ సూపర్ సోనిక్ చార్జ్‌తో రియల్‌మీ కొత్త టెక్నాలజీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రియల్‌మీ అనేది భారత యువతలో అత్యంత పేరుగాంచిన అత్యుత్తమ బ్రాండ్. రియల్ మీ తన తరువాత తరం 320 వాట్స్ ఛార్జింగ్ టెక్నాలజీని పరిశ్రమలో ప్రమాణాలకు అనుగుణంగా మరలా నిర్వచించింది. 320 వాట్స్ సూపర్ సోనిక్ చార్జ్ శక్తి, భద్రత, సత్వర ఛార్జింగ్ టెక్నాలజీని తీసుకొని వచ్చింది. అది పరిశ్రమలో వినియోగదారుల అనుభవాలను కొత్త ఎత్తులకు తీసుకొని వెళ్తుంది. ఎక్కడా చూడని 320 వాట్స్ సూపర్ సోనిక్ చార్జ్‌ని మాత్రమే కాకుండా రియల్‌మీ దాని 'నెంబర్ సిరీస్'–రియల్‌మీ 13 సిరీస్ 5జితో పాటు కొత్త ఎడిషన్‌ను లాంచ్ చేస్తుంది. రియల్‌మీ కొత్త నంబర్ సిరీస్ 'పనితీరు' మీద ఎక్కువ దృష్టి పెడతామని నొక్కి చెబుతుంది. ఈ గొప్ప మార్పిడి వారి స్మార్ట్‌ఫోన్‌ల నుంచి వివిధ సామర్థ్యాలను కోరుకునే వారికి, గేమ్స్ అనుభవాలను అందించే వారికి, పూర్తి సమాధానాలను అందించే వారికి మారుతున్న అవసరాలకు తగ్గట్టు వారిని అన్ని విధాలుగా సంతృప్తిపరుస్తుంది. కేవలం ఒక్క నిమిషంలో 320 వాట్స్ చార్జర్ 26శాతం సామర్థ్యాన్ని చార్జ్ చేస్తుంది. అది ఫోన్‌ని 50శాతం చార్జ్ చెయ్యడానికి రెండుకన్నా తక్కువ నిమిషాలు తీసుకుంటుంది.

# జాతీయ జెండాల పంపిణీ

## బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో 50 జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా నేడు జరగబోయే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి ఈ జెండా పండుగను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని అన్నారు స్వాతంత్ర సమరయోధులు స్వాతంత్రం కోసం చేసిన త్యాగాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్ బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దంతురి అరుణ్ పాతకోట నరేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేష్ మైసోళ్ళ రమేష్, మైసోళ మత్స్యగిరి, కీర్తి వెంకటేశం, జంగయ్య పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆలేరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పేషంట్‌లకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిష్టర్‌ను పరిశీలించి జ్వరంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు, పరీక్షలకు సంబందించిన కిట్స్,ర్యాపిడ్ టెస్ట్ వివరాలను అడిగినారు.పేషంట్లకు సరిపోను మందులు ఉన్నాయా లేవో అడిగినారు.జ్వరానికి సంబందించిన ఏ ప్రాంతం నుండి ఎక్కువ మంది వస్తున్నారో అడిగినారు.ఆ ప్రాంతాలలో ఆశా,వైద్య సిబ్బందితో ఇంటింటి జ్వర సర్వేను చేయాలని ,జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డా॥స్వప్న రాథోడ్,డా॥రహీమ్,డా॥శిరీష పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో పద్మావతి అమ్మగారి కుంకుమార్చన



భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మహలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణమాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు.ఆలయ ఆవరణలో లక్ష్మి మండపంలో అమ్మవారికి సకల బంగారు అభరణాలు, పట్టు వస్త్రాలు,పూలమాలతో ఆలంకరించి కొలువు తీర్చారు.ఆపై సహస్రనామాలను పఠనం చేస్తూ పద్మావతి అమ్మవారికి కుంకుమ పూజలు జరిపి మహ మంగళ హరతులు సమర్పించారు.ఈ సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని పలువురు భక్తులు,ప్రముఖులు దర్శించుకున్నారు.

# యాదాద్రిలో మహా వైభవంగా వార్షిక పవిత్రోత్సవాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాలు బుధవారం సాయంత్రం ప్రారంభమైనాయి.స్వస్తి వాచనం, పుణ్యాహవాచనం, అంకురార్పణ,మత్సంగ్రహణం పూజలతో పవిత్రోత్సవాలు ఆలయ అర్చకులు ప్రారంభించారు.వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పవిత్రోత్సవాలు నిర్వహించారు. ఈ నెల 16 వరకు పవిత్రోత్సవాలు జరగనున్నా యి. పవిత్రోత్సవాల సందర్భంగా రేపు, ఎల్లుండి రెండు రోజులపాటు స్వామివారికి జరిగే నిత్య, శాశ్వత, మొక్కు కల్యాణాలు,సుదర్శన నారసింహ హెూమం రద్దు ఆలయ అధికారులు చేశారు.పవిత్రోత్సవాల అనంతరం ఈనెల 17 నుంచి ఆర్జిత సేవలు పునరుద్ధరించనున్నారు. ఏడాది పాటు ఆలయంలో జరిగిన పూజల్లో తెలిసీ తెలియక ఏవైనా తప్పులు జరిగుంటే, ఆ తప్పులు చెరిగిపోవడం కోసం శాస్త్రబద్ధంగా ప్రతి సంవత్సరం పవిత్రోత్సవాలను ఆలయ అర్చకులు నిర్వహిస్తామన్నారు. తెలిసీ తెలియక చేసిన తప్పులను మన్నించి, మాపై కరుణా కటాక్షాలు చూపించాలని కోరుతూ స్వామివారికి పవిత్రోత్సవ ఉత్సవాలు జరుపుతామన్నారు. బుధవారం నుంచి ఈ నెల 16వతేదీ వరకు యాదాద్రి క్షేత్రంలో పవిత్రోత్సవాలను శాస్త్రబద్దంగా వైభవోపేతంగా నిర్వహిస్తామని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ భాస్కరరావు, ప్రధాన అర్చకులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో హారా ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి వట్టిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ హర్ ఘర్ తీరంగా దేశంలో ప్రతి ప్రాంతంలో నిర్వహించడం జరుతుంది. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో పాలుపంచుకోవడం అదృష్టమని అన్నారు. అలాగే భారత్ దేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం విశ్వగురు కన్ననది అన్ని ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుంది. అన్ని రాన్నున కాలం మొత్తం భారత దేశందే అన్ని అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితం వల్ల వచ్చిందని మన దేశ స్వాతంత్ర సమరయోధులను ఎప్పటికీ మర్చిపోవద్దు అన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను చందర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బోడ బుచ్చి బాబు, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు వాల్మీకి అజయ్, జనరల్ సెక్రటరీలు సురేష్, ఆకుల దేవేందర్ బీజేపీ స్టేట్ కౌన్సిల్ మేమనర్ రచ్చ శ్రీనివాస్,జిల్లా సెక్రటరీ కదూరి అచ్చయ్య బీజేపీ పట్టణ మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, మందోజు నరేష్ బూడిద నవీన్, బీజేవైఎం నాయకులు కర్రె శ్యామ్ విజయ్, సందీప్ సుధగని శివ పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి మాత విగ్రహావిష్కరణ

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారము అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ విద్య సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిట్టీపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ తడక రమేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణ, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు శ్రేష్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిరికొండ నరసింహారావు, అభినవ యూత్ అధ్యక్షులు వర్కల గణేష్ కుమార్, పోచంపల్లి మునిసిపల్ కౌన్సిలర్లు, యూత్ ఉపాధ్యక్షులు జోగు రవీందర్, ప్రధాన కార్యదర్శి గంజి నర్సింమా, సహాయక కార్యదర్శి వేముల నరేష్, యూత్ సభ్యులు సుంకి సాయి కుమార్, వల్లాల బలరాజు, లింగస్వామి, గుజ్జా పద్మారుషి, మహేశ్వరం ప్రసాద్, రచ్చ శేఖర్, సిద్దుల దయాకర్, బిజ్జ బాలకృష్ణ, గుండు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలి

## బిజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్శిత్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలి అని బిజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్శిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు బుదవారం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగ యాత్రలో భాగంగా జనగణన గీతా లాపన పాఠశాల విద్యార్థులతో కలిసి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, ప్రోగ్రాం ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ దేశ రక్షణ కొరకు మేము సైతం అంటూ జనగణమన గీతా లాపన కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, నకరెకంటి లింగస్వామి, సీనియార్ నాయకులు వేదాంతం గోపి నాథ్, కంబంపాటి నర్సింహ్మా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెగదాల లింగస్వామి, అక్కెన పల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరమల్ల సురేష్,కర్నాటి లింగయ్య, ఎర్పుల క్రాంతి కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

